

# ఇట్లు ఒక రైతు

గొర్రెపాటి నరేంద్రనాధ్

# ఇట్లు ఒక రైతు

గొర్రెపాటి నరేంద్రనాథ్

హైదరాబాద్ బుక్ ట్రస్ట్

ఇట్లు ఒక రైతు

మొదటి ముద్రణ : ఫిబ్రవరి, 2009

పునర్ముద్రణ : ఆగస్ట్, 2010

ప్రతులకు, వివరాలకు : హైదరాబాద్ బుక్ ట్రస్ట్,
ప్లాట్ నెం.85,
బాలాజీనగర్, గుడిమల్కాపూర్,
హైదరాబాద్ - 500 067
ఫోన్: 23521849

# అంకితం

పాలకుల మూర్ఖత్వంతో “అభివృద్ధి” రథచక్రాల కింద నలిగిపోయి, నిరాశతో దేశవ్యాప్తంగా ఆత్మహత్యలు చేసుకున్న లక్షలాది మంది రైతులకు, అనాథలైపోయిన వారి కుటుంబాలకు.

ఎంత ఉన్నత ఉద్యోగంలో వున్నా తన రైతు స్వభావాన్ని మరవని మా నాన్నగారు గొర్రెపాటి రామచంద్రనాయుడు గారికి, నాకు జన్మనిచ్చి అన్ని విధాలా మంచి పనులే చేయమని నిరంతరం ప్రోత్సహించిన మా అమ్మ గొర్రెపాటి లక్ష్మీదేవి గారికి. ...

తన తుది శ్వాస వరకూ గ్రామీణ పేదల కోసం, రైతుల కోసం కృషి చేస్తూ, భూసంస్కరణల అమలుకోసం నిరంతరం పోరాడుతూ, పోరాడమని వెన్నుతట్టి ప్రోత్సహించిన అమరులు కామ్రేడ్ కొల్లా వెంకయ్యగారికి ...

ఇది ఇట్లు ఒకరైతు ద్వితీయముద్రణ. రచయిత నరేంద్రనాథ్ అకాల మరణానంతరం సుమారు ఏడాదికి వెలువడుతున్న ఈ ముద్రణలో ఆయన గురించి బాలగోపాల్, హర్షమందర్‌లు రాసిన వ్యాసాలను కూడా జతచేస్తున్నాం. నరేన్ వ్యక్తిగత జీవితాన్నీ, ఆయన ఆలోచనలనూ విడదీసి చూడలేం. ఆ రెండూ అంత గాఢంగా పెనవేసుకుపోయాయి. అందుకే ఆయన గురించి రాసిన ఈ వ్యాసాలతో పుస్తకానికి నిండుదనం చేకూరుతుందని, అంతేకాదు, నిజమైన నిలకడైన 'అభివృద్ధి' గురించి ఆసక్తిగల పాఠకులకు నరేన్ జీవితమూ, మరణమూ కూడా ఎన్నో విషయాలను అవగాహనలోకి తెచ్చేవేనని భావిస్తున్నాం.

హైదరాబాద్ బుక్ ట్రస్ట్

ఆగస్ట్ 2010

# అసాధారణులలో ఒకడు

గాంధేయవాదులు ఆయనను కమ్యూనిస్టు అనుకునేవారు. కమ్యూనిస్టులు ఆయనను గాంధేయవాది అనుకునేవారు. ఆయన మాత్రం ఎటువంటి ఇబ్బందీ లేకుండా ఇద్దరి వేదికలలోనూ పనిచేసేవాడు. మంచికోసం పనిచేసే ఏ వేదికలోనయినా ఇమిడేవాడు. ఇమిడి పనిచేసేవాడు. అట్లాగని తన అభిప్రాయాలు ఎక్కడా దాచుకునేవాడు కాడు. ఎవరి దగ్గర వారి అభిప్రాయాలు పలికేవాడు కాడు. పైగా ఎవరితో కలిసి పనిచేసినా వారి దృక్కోణానికి కనిపించని విషయాలు, తోచని ఆలోచనలు చర్చకు పెట్టేవాడు. గాంధేయవాదులను వర్గదోపిడీ సంగతేమిటని అడిగేవాడు. కమ్యూనిస్టులను ప్రజాస్వామ్యం గురించి, హింస గురించి ప్రశ్నించేవాడు. బయట ఉండి ఇటువంటి ప్రశ్నలు వేసిన వాళ్ళు చాలా మందే ఉన్నారు. కాని నరేంద్రనాథ్ ఇద్దరితోనూ కలిసి పనిచేస్తూ ఇద్దరి వేదికలలోనూ పనిచేస్తూ ఈ ప్రశ్నలు లేవదీసేవాడు.

ఇది నరేంద్రనాథ్ స్వభావం నుంచి వచ్చిందే తప్ప తెచ్చి పెట్టుకున్న ఎత్తుగడ కాదు. మంచి చేసే వారెవరినయినా

మనస్ఫూర్తిగా ఇష్టపడేవాడు. గాంధేయవాదాన్ని విస్తృత ప్రజాఉద్యమాలలో ఆచరించాలని ప్రయత్నిస్తున్న మేధాపాట్కర్ తోనూ కలిసి పనిచేశాడు. కమ్యూనిస్టు కొల్లా వెంకయ్య గారినీ చాలా అభిమానించి భూ సంస్కరణల అమలు కోసం ఆయనతోనూ కలిసి పనిచేసేవాడు. నరేంద్రనాథ్‌కు అభిప్రాయాలు లేక కాదు. కానీ పిడివాదం లేశమంత కూడ ఉండేది కాదు. ఉదాహరణకు హింస ఏ కారణంగా చేసినా ఎవరు చేసినా తప్పని నమ్మేవాడు. కానీ ఉద్యమాలూ ఉద్యమకారులూ చేసే హింసను ఖండించడానికి నిరాకరించే పౌర హక్కుల సంఘంలో బాధ్యతలు తీసుకొని మరీ పనిచేశాడు. మానవ హక్కుల వేదిక ఏర్పడిన తరువాత, ఉద్యమకారులు హింసను అన్యాయంగా ప్రయోగిస్తే ఖండిస్తామని అంటే 'హింసకు న్యాయం అన్యాయం ఏమిటి అసలు హింసే అన్యాయం' అంటూ అభ్యంతరం తెలిపాడు గానీ మళ్ళీ బాధ్యతలు తీసుకొని మరీ పని చేశాడు.

పేదలకు పంచడానికి ఇంకా భూములెక్కడున్నాయి అని కమ్యూనిస్టులు సహితం అనుకుంటున్న దశలో తన స్వంత జిల్లా అయిన చిత్తూరులో పేదలకు పంచని, పంచినా అన్యాక్రాంతమైన సీలింగ్ భూముల్ని, భూస్వాములు బోగస్ సెటిల్ మెంట్ పట్టాలు

పొందిన ఎస్టేట్ భూముల్ని ఎన్ని వేల ఎకరాలున్నాయో ఒక్కొక్కటిగా బయటకు తీసి భూ సంస్కరణల కార్యాచరణోద్యమం పేరిట దళిత సంఘాలనూ ఇతర ఉద్యమకారులనూ కలుపుకొని కలెక్టర్ల, జాయింట్ కలెక్టర్ల వెంటపడ్డాడు. గడచిన అయిదారు సంవత్సరాలలో ఆ జిల్లాలో పనిచేసిన రెవెన్యూ అధికారులెవ్వరూ నరేంద్రనాథ్‌ను జీవితంలో మరచిపోలేరు. మావోయిస్టులకూ రాష్ట్ర ప్రభుత్వానికీ మధ్య చర్చలు విఫలం అయిన తరువాత మావోయిస్టుల సూచన మేరకు ఏర్పడిన భూమి కమిషన్‌లో కూడా చొరవ తీసుకొని పనిచేశాడు.

ఒకటి సత్యమని నమ్మిన తరువాత దానిని ఆచరించకుండ ఉండడం నరేంద్రనాథ్‌కు తెలీదు. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో పిజి చేశాడు కనుక మంచి ఉద్యోగంలో స్థిరపడి అభ్యుదయం గురించి రాస్తూ మాట్లాడుతూ సమాజం మన్ననలు పొంది ఉండవచ్చు. కానీ అది అతని నైజం కాదు. హైదరాబాద్‌కు తిరిగి వచ్చాడు. ఆ రోజులలో హైదరాబాద్‌లో మత ఘర్షణలు తరచుగా జరిగేవి. మతతత్వాన్నీ, మతతత్వ పార్టీలనూ తిడుతూ కూర్చుంటే చాలదనీ పాత బస్తీలో ప్రజలకు కరువయిన పౌర సదుపాయాలు కల్పించడం, వాటికోసం ఆందోళన చేయడం అవసరమనీ నమ్మి

'హైదరాబాద్ ఏక్తా'లో భాగం అయ్యాడు. పాత బస్తీలో ఉచిత క్లినిక్‌ల ఏర్పాటులో నిమగ్నమయి కొంతకాలం పనిచేశాడు.

అయితే తన కార్యరంగం హైదరాబాద్ కాదనే నిర్ణయానికి వచ్చాక తన భావాలు చాలావరకు పంచుకునే సహచరి ఉమాశంకరితో కలిసి చిత్తూరు జిల్లాలోని తన స్వగ్రామమయిన వెంకటాపురం వెళ్ళిపోయాడు. వ్యవసాయం చేసుకుంటూ సామాజిక అభ్యుదయం కోసం కృషి కొనసాగించాడు. పేదల చేత తాగుడు మాన్పించడం కోసం కృషి చేశాడు. కులాంతర వివాహాలు చేశాడు. "రెండు గ్లాసుల" దుర్మార్గానికి వ్యతిరేకంగా ఊరూరూ తిరిగి ప్రచారం చేసి చాలా చోట్ల మాన్పించగలిగాడు. ఆ జిల్లాలో దళితులు వోట్లేసి ఎరుగని గ్రామాలు అనేకం ఉన్నాయని తెలుసుకొని దళిత పల్లెలలో ప్రత్యేక పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేయాలని పట్టుబట్టి చాలా చోట్ల సాధించాడు. వ్యవసాయాన్ని నిరాదరణ ద్వారా, తప్పుడు అభివృద్ధి విధానాల ద్వారా ధ్వంసం చేసిన పాలకనీతికి ఒక మెట్ట ప్రాంతపు రైతుగా స్పందించాడు. అన్ని విషయాలలో లాగ ఈ విషయంలో కూడ ప్రభుత్వాన్ని తిట్టుకుంటూ కూర్చుంటే చాలదనీ మనం చేసేది చేయాలనీ నమ్మాడు. రసాయన ఎరువులు, మందులు వాడకుండ

వ్యవసాయం చేసే ప్రయోగాన్ని తన భూమిలోనే చేశాడు. గ్రామంలో ఒక రైతు మాత్రమే ఈ ప్రయోగం చేస్తే  అందులో ఎన్ని కష్టాలున్నాయో ఆచరణాత్మకంగా గ్రహించాడు. నిరాశ చెందాడుగానీ నిస్పృహలో సహితం తనను గురించి తాను చమత్కరించే నైజం ఉన్న వ్యక్తి కాబట్టి డీలాపడిపోలేదు. 'ఇట్లు ఒక రైతు' అనే శీర్షికతో తన అనుభవాన్ని పుస్తకంగా ప్రచురించాడు.

ఒక దశాబ్దం కింద విద్యుత్ రంగ సంస్కరణలు ప్రారంభమయిననాటి నుంచి వాటికొక వినియోగదారుడైన రైతుగానూ, ఉద్యమకారుడిగానూ నరేంద్రనాథ్ స్పందించాడు. వాటి లోతుపాతులు బాగా అధ్యయనం చేసి పదిమందికీ వివరించి చెప్పాడు. విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ ప్రతీ సంవత్సరం నిర్వహించే టారిఫ్ విచారణలకు సవివరమయిన విమర్శతోనూ ప్రతిపాదనలతోనూ హాజరయ్యేవాడు. తన మిత్రులకు తర్ఫీదు ఇచ్చి వారిని బతిమాలి బామాలి హాజరయ్యేట్టు చూసేవాడు.

ప్రాజెక్టు నిర్వాసితుల గురించి బాధితుల గురించి, ఇవ్వాళ ఆందోళనచేయడం సాధారణ విషయమయిందిగానీ శ్రీశైలం ప్రాజెక్టునాడే దిక్కు లేకుండా ఊర్లు ఖాళీ చేసిన ప్రజల గురించి సమాచారం సేకరించాడు. చర్చ పెట్టాడు. ఏసమస్యనయినా

ప్రజలతో చర్చ పెట్టడమే ఇష్టపడేవాడు. పట్టణాలలో జరిగే సభల కంటే గ్రామాలలో తిరిగేపాదయాత్రలనే ఎక్కువ ఇష్టపడేవాడు. మెదడు క్యాన్సర్ సెకండరీస్ ఏర్పడ్డాయని తెలిసిన తరువాత కూడ సింగరేణి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా కరీంనగర్ జిల్లాలో జరిగిన పాదయాత్రలో ఉత్సాహంగా పాల్గొన్నాడు.

నరేంద్రనాథ్ ఇన్ని పనులనూ చేయడమే కాక అన్ని పనులూ నవ్వుతూచేసేవాడు. పసిపిల్లవాడి నవ్వు అతని ముద్ర. చర్చలయినా నవ్వుతూనే పెట్టేవాడు. సంస్థాగత సమావేశాలకు నరేంద్రనాథ్ హాజరవుతున్నాడంటే ఏదో ఒక చర్చ పెట్టడానికే అని అందరికీ తెలుసు. నిరంతరం వాదించేవాడు కాని ఎదుటివారిని ఎప్పుడూ కించపరిచే వాడుకాదు. ఎదుటివారిని గాయపరచడమే వాదనలోవిజయం అని భావించేవారు మనకు ఉద్యమాలలో, ఉద్యమ సంస్థలలో చాలా మంది కన్పిస్తారు. తేడాలు రాగానే సంస్థలు చీలిపోవడానికి ఇదొక ముఖ్యకారణం. నరేంద్రనాథ్ దీని పూర్తిగా భిన్నమైన వ్యక్తి. ఉద్యమాలలోనే కాదు, సామాజిక సంఘర్షనలోనూ అంతే. అతను అన్యాయన్ని ద్వేషించాడు గానీ ఏ మనిషినీ ద్వేషించలేదు. బహుశా అతను గాంధీయిజం అని అర్థం చేసుకున్నది అదేననుకుంటాను. దీనిని గాంధీ ఎంతగా

ఆచరించారో తెలీదుగానీ నరేంద్రనాథ్ మాత్రం మనస్ఫూర్తిగా ఆచరించాడు. మనిషిగా మంచితనాన్ని ఏ మాత్రం కోల్పోకుండా న్యాయం కోసం జరిగే సంఘర్షణలో భాగస్వాములు కావచ్చునని రుజువు చేశాడు.

చనిపోయిన వాళ్ళకు నివాళులు అర్పించేటప్పుడు 'అసాధారణమైన మనిషి' అనడం పరిపాటి. అయితే నిజమైన అర్థంలో అసాధారణమైన మనుషులు ప్రపంచంలో కొద్దిమందే ఉంటారు. ఆ కొద్దిమందిలో ఒకడుగొర్రెపాటి నరేంద్రనాధ్. అటువంటి వ్యక్తి 57 సంవత్సరాల వయసులోనే క్యాన్సర్ రోగంతో ఈ లోకానికి దూరం చేయడం నిజంగా చాలా బాధాకరం.

నరేంద్రనాథ్ అన్యాయాన్ని ద్వేషించాడు గానీ ఏ మనిషినీ ద్వేషించలేదు. బహుశా అతను గాంధీయిజం అని అర్థం చేసుకున్నదిఇదేననుకుంటాను. దీనిని గాంధీ ఎంతగా ఆచరించారో తెలీదుగానీ నరేంద్రనాథ్ మాత్రం మనస్ఫూర్తిగా ఆచరించాడు. మనిషిగా మంచితనాన్ని ఏ మాత్రం కోల్పోకుండా న్యాయం కోసం జరిగే సంఘర్షణలో భాగస్వాములు కావచ్చునని రుజువు చేశాడు.

**-కె.బాలగోపాల్**

జూలై 7, 2009, ఆంధ్రజ్యోతి.

# నరేన్ నుండి నేర్చుకున్నది

తన పొలంలో, సేవారంగంలో ప్రశాంతంగా పని చేసుకోడానికి, ముప్పై ఏళ్ళవయస్సులో నరేన్ తన గ్రామానికి వెళ్ళిపోయాడు. భూస్వాముల కుటుంబంలో పుట్టాడు. గ్రామ కుల కట్టుబాట్లను మార్చడం ఇష్టంలేని ఆయన తండ్రి దళితులకు వంటగది ప్రవేశాన్ని నిరాకరించేవాడు. కానీ నరేన్ కూడా తన సుతిమెత్తని పద్ధతిలో మొండివాడే. తన సత్యాగ్రహాన్ని విలక్షణ పద్ధతిలో రూపొందించుకున్నాడు. తండ్రి బ్రతికున్నంత కాలం ఆయన తన భోజనాన్ని తనను కలవడానికి వచ్చిన దళితులతో కలిసి వంటగదిలోని నేలమీదే చేసేవాడు. ఆయన భార్య, ఇద్దరు కూతుర్లు ఆయన్ను అనుసరించేవారు. తండ్రి ఒంటరిగా భోజనం చేయకూడదనే ఉద్దేశ్యంతో బల్లదగ్గర ఆయనతో పాటు కూర్చునేవాడు, కానీ భోంచేసేవాడు కాదు. ఆయన భోజనం ఆ తర్వాత నేలమీదే.

సన్నిహితులకు నరేన్ అయిన గొర్రెపాటి నరేంద్రనాథ్ మెదడు క్యాన్సర్‌తో కొన్ని నెలలక్రితం జూలై 5,2009న ప్రశాంతంగా చివరి శ్వాస వదిలాడు ఆయన చివరి క్షణాలలో కుటుంబ

సభ్యులు, సన్నిహితులతో పాటు నేనూ ఆయన పక్కనే వున్నాను. ఆయనంటే చాలామందికి ప్రేమని తెలుసు. కానీ ఆయన మరణ వార్తతో అంతమంది గుమికూడతారని అనుకోలేదు. ఆయన శరీరాన్ని చిత్తూరు జిల్లాలోని స్వగ్రామానికి తీసుకుపోయాం. ఆయన శ్రద్ధాంజలి ఘటిస్తూ రాత్రికి రాత్రే పోస్టర్లు తయారు చేశారు. ఆయన స్మృతికి గౌరవ సూచకంగా, జిల్లా కలెక్టరు, ఇతర ఉన్నతాధికారులు మౌనం పాటించారు. గుర్తున్నంతమేరకు అలాంటిది గతంలో ఎన్నడూ జరగలేదు. ఆయన అంతిమ యాత్రలో వందలాదిమంది పాల్గొన్నారు. గ్రామంలో దళితులు, అగ్రకులస్తులు, ప్రతి ఒక్కరూ తమ స్వంత కొడుకునో, సోదరుణ్ణో కోల్పోయినట్లు భావించారు.

నరేన్ను గత మూడు దశాబ్దాలుగా నేను ఎరుగుదును. కానీ ఆయన అంతమంది జీవితాల్ని సృజించాడని, ప్రభావితం చేశాడని అనుకోలేదు. నరేన్‌లాగ, అతికొద్దిమంది తమలోని మంచితనాన్ని చాలా చిన్న విషయంగా సాధారణంగా తీసుకుంటారు. నా స్నేహితుడి గురించి నా అన్వేషణ ఆయన మమ్మల్ని వదలిపోయిన తర్వాతే మొదలైంది. ఆక్రమంలో జీవితం

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/kbook.php?id=1281](http://kinige.com/kbook.php?id=1281)**

* * *